Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

అంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 10] AMARAVATI, MONDAY, 20th MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 20th March, 2023.

## L. A. Bill No. 10 of 2023

**A BILL FURTHER TO AMEND THE REGISTRATION ACT. 1908 IN ITS APPLICATION TO THE STATE OF ANDHRA PRADESH.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-fourth Year of the Republic of India as follows: -

1. (1) This Act may be called the Registration (Andhra Pradesh Amendment) Act, 2023. — Short Title extent and Commencement.

(2) It shall extend to the whole of the State of Andhra Pradesh.

(3) It shall come into force on such date as the State Government may, by notification in the Andhra Pradesh Gazette, appoint.

2. In the Registration Act, 1908 (hereinafter referred to as the Principal Act), in section 2, after clause (5), the following clause shall be inserted, namely,- — Amendment of section 2. Act No. XVI of 1908.

"(5-A) "forged document" shall have the same meaning assigned to it in section 470 of the Indian Penal Code, 1860.". — Central Act No. XLV of 1860.

Insertion of new section 22-C

3. In the principal Act, after section 22-B, the following section shall be inserted, namely,-

"**22-C. Refusal to register forged documents and other documents prohibited by law:** - Notwithstanding anything contained in this Act, the registering officer shall refuse to register the following documents, namely,-

(1) forged document;

(2) document relating to transaction, which is prohibited by any Central Act or State Act for the time being in force;

(3) document relating to transfer of immovable property by way of sale, gift, lease or otherwise, which is attached permanently or provisionally by a competent authority under any Central Act or State Act for the time being in force or any Court or Tribunal;

(4) any other document as the State Government may, by notification, specify.".

Amendment of section 32.

4. In the principal Act, in section 32, after clause (c), the following proviso shall be added, namely,-

"Provided that the State Government may, by notification, specify such document which may be presented through electronic form.".

Substitution of section 32-A.

5. In the principal Act, for section 32-A, the following sections shall be substituted, namely,-

"32-A. Registration by electronic form - In cases, where the document is presented for registration by electronic form the procedure for its presentation, appearance for admission, endorsements, manner of fixing signature and seal, mode of payment of registration fees and other fees and such other process shall be such as may be prescribed by rules made in this behalf.

32-AA. Compulsory affixing of photograph, etc. - Every person presenting any document at the proper registration office under section 32 shall affix his passport size photograph and fingerprints to the document:

Provided that where such document relates to the transfer of ownership of immovable property, the passport size photograph and fingerprints of each buyer and seller of such property mentioned in the document shall also be affixed to the document

Provided further that the photographs and fingerprints shall not be required to be affixed in respect of any person, whether presenting or executing a document or signing as witness in any such document, whose identity has been established through biometric authentication in accordance with any law for the time being in force.".

6. In the principal Act, in section 52, in sub-section (1) in clause (a) for the expression "under section 32-A" the expression "under section 32-AA" shall be substituted. Amendment of section 52.

7. In the principal Act, in section 69, in sub-section (1) after clause (gg), the following clause shall be inserted, namely, - Amendment of Section 69.

"(ggg) Regulating the procedure for presentation of documents, appearance for admission, endorsements, manner of fixing signature and seal, mode of payment of registration fees and other fees and such other process, when the document is presented by electronic form.".

8. (1) In the principal Act, after section 77, the following sections shall be inserted, namely,- insertion of new sections 77-A and 77-B.

**"77-A. Cancellation of registered documents in certain cases:-** (1) The Registrar, either suo motto or on a complaint received from any person, is of the opinion, that registration of a document is made in contravention of section 22-A or section 22-B or section 22-C, shall issue a notice to the executants and all the parties to the document and parties to subsequent documents, if any, and all other persons who in the opinion of the Registrar, may be affected by the cancellation of the document, to show cause as to why the registration of the document shall not be cancelled. On consideration of reply, if any received thereof, the Registrar may cause the material facts to be put up a committee, headed by the District Collector as defined in the rules thereof, within a specific time frame, to cancel the registration of the document and cause to enter such cancellation in the relevant books and indexes.

(2) The power under sub-section (1) may also be exercised by the Inspector General of Registration.

**77-B. Appeal.** (1) Any person aggrieved by an order of the Registrar under sub-section (1) of section 77-A may prefer an appeal to the Inspector General of Registration within thirty days from the

date of cancellation of the document and the Inspector General of Registration shall pass an order confirming, modifying or cancelling the order of the Registrar.

(2) In the case of an order passed by the Inspector General of Registration under sub-section (2) of section 77-A, an appeal shall lie to the State Government, to a committee, as defined in rules within thirty days from the date of the order.".

Insertion of new sections 81-A and 81-B.

9. In the principal Act, after section 81, the following sections shall be inserted, namely,-

**"81-A. Penalty for registering documents in contravention of sections 22-A, 22-B and 22-C.**

(1) Every registering officer appointed under this Act and every person employed in his office for the purposes of this Act, who, being charged with registering the documents presented for registration under this Act, registered documents in contravention of section 22-A, section 22-B or section 22-C, shall be punishable with imprisonment for a term which may be extended to three years, or with fine, or with both.

(2) Nothing contained in this section shall apply in the case of registration of a document made in good faith.

Central Act XLV of 1860.

**Explanation** - For the purpose of this sub-section, the expression "good faith" means any act believed or done by a person in good faith with due care, caution and sense of responsibility or by mistake of fact believing himself justified by law under section 79 of the Indian Penal Code, 1860.

**81-B. Offences by Companies. (1) Where** an offence under this Act has been committed, by a company, every person who, at the time the offence was committed, was in-charge of, and was responsible to, the company for the conduct of the business of the company, as well as the company, shall be deemed to be guilty of the offence and shall be liable to be proceeded against and punished accordingly:

Provided that nothing contained in this sub-section shall render any such person liable to any punishment, if he proves that the offence was committed without his knowledge or that he had exercised all due diligence to prevent the commission of such offence.

(2) Notwithstanding anything contained in sub-section (1), where any offence under this Act has been committed by a company and it is proved that the offence, has been committed with the consent or connivance of, or it attributable to, any neglect on the part of any director, manager, secretary or other officer of the company, such director, manager, secretary or other officer shall be deemed to be guilty of that offence and shall be, liable to be proceeded against and punished accordingly.

**Explanation:-** For the purposes of this section,-

(a) "Company" means anybody corporate and includes a firm or other association of individuals; and

(b) "Director" in relation to affirm means a partner in the firm.".

## STATEMENT OF OBJECTS AND REASONS

Government to curtail fraudulent registrations of documents, the unscrupulous persons, through forged sale deeds still encumber properties, causing much suffering to the real land owners. Several circulars have been issued by the Inspector General of Registration in regard to verification of original title deeds, encumbrance certificates, revenue records, etc., before registration by the Registering Officers, to prevent fraud, forgery and impersonation in registration of immovable properties. Despite taking precautionary measures, registration of forged documents continues to take place and the aggrieved parties are approaching for cancellation of the same. The provisions of the Registration Act, 1908 (Central Act XVI of 1908) do not empower the registering officer or any other authority to cancel a document once registered, even on the ground of fraud, impersonation, etc., causing grave hardship to the public at large.

To mitigate the sufferings of the registrant public, the Government have decided to amend the said Central Act XVI of 1908 in its application to the State of Andhra Pradesh, suitably for the above said purpose.

The Bill seeks to give effect to the above decision

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1, 3, 4 and 5 of the Bill authorize the Government to issue notifications in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

All such notifications issued, which are intended to cover the matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal,type and mainly intended to cover matters of procedure.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

**The** Registration (Andhra Pradesh Amendment) Bill, 2023 after it is passed by both the Houses of the State Legislature, may be reserved by the Governor for consideration and assent of the President under article 254 (2) of the Constitution of India.

**DHARMANA PRASADA RAO,**
MINISTER FOR REVENUE,
REGISTRATION & STAMPS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, మార్చి నెల, 20వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 10వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపచేయుటలో రిజిస్ట్రేషను చట్టము, 1908ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

1. (1) ఈ చట్టమును రిజిస్ట్రేషను (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2023 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి వర్తించును.

(3) ఇది రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా ఆంధ్రప్రదేశ్ గెజెటులో నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. రిజిస్ట్రేషను చట్టము, 1908 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో ఖండము (5) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1908లోని XVI చట్టము.

"(5-ఏ) "దొంగ సంతకపు దస్తావేజు" అను పదములు భారత శిక్షాస్మృతి, 1860లోని 470వ పరిచ్ఛేదములో వాటికి ఈయబడిన అర్థములనే కలిగియుండవలెను.". 1860లోని కేంద్ర చట్టము నెం.XLV.

3. ప్రధాన చట్టములోని 22-బీ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,- 22-సీ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

"22-సీ. శాసనము ద్వారా నిషేధించబడిన దొంగ సంతకపు దస్తావేజులు మరియు ఇతర దస్తావేజులను రిజిస్టరు చేయుటకు తిరస్కరించుట:- ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికీ రిజిస్టరు చేయు అధికారి ఈ క్రింది దస్తావేజులను రిజిస్టరు చేయుటకు నిరాకరించవలెను, అవేవనగా,-

(1) దొంగ సంతకం చేసిన దస్తావేజు;

(2) ప్రస్తుతం అమలులో ఉన్న ఏదేని కేంద్ర చట్టము లేదా రాష్ట్ర చట్టము ద్వారా నిషేధించబడిన కార్యవ్యవహారమునకు సంబంధించిన దస్తావేజు;

(3) ప్రస్తుతం అమలులో ఉన్న ఏదేని కేంద్ర చట్టము లేదా రాష్ట్ర చట్టము క్రింద సమర్థ ప్రాధికారి లేదా ఏదేని న్యాయస్థానము లేదా ట్రిబ్యునలుచే శాశ్వతముగా లేక తాత్కాలికముగా జప్తు చేయబడిన స్థిరాస్తిని, విక్రయము, బహుమతి, కౌలు లేదా ఇతర విధముగా అంతరణ చేయుటకు సంబంధించిన దస్తావేజు;

(4) రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్దిష్టపరచునట్టి ఏదేని ఇతర దస్తావేజు.".

4. ప్రధాన చట్టములోని 32వ పరిచ్ఛేదములో ఖండము (సి) తరువాత ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,- 32వ పరిచ్ఛేదమునకు సవరణ.

"అయితే రాష్ట్ర ప్రభుత్వము, ఎలక్ట్రానిక్ ప్రరూపం ద్వారా దాఖలు చేయునట్టి దస్తావేజును అధిసూచన ద్వారా నిర్దేశించవచ్చును.".

32-ఏ పరిచ్ఛేదమును ఉంచుట.

5. ప్రధాన చట్టములోని 32-ఏ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది పరిచ్ఛేదములను ఉంచవలెను, అవేవనగా,-

"32-ఏ. ఎలక్ట్రానిక్ ప్రరూపం ద్వారా రిజిస్ట్రేషను-ఎలక్ట్రానిక్ ప్రరూపం ద్వారా రిజిస్ట్రేషన్ కొరకు దస్తావేజును దాఖలు చేయు సందర్భములలో, దానిని దాఖలు చేయుటకు కార్యవిధానము, అనుమతి కొరకు హాజరు, ఎండార్సుమెంట్లు, సంతకము మరియు సీలుచేయు రీతి, రిజిస్ట్రేషను ఫీజులు మరియు ఇతర ఫీజుల చెల్లింపు విధానము మరియు అట్టి ఇతర ప్రక్రియలు, ఇందు కోసం చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడునట్లుగా ఉండవలెను.

32-ఏఏ. ఫోటోగ్రాఫ్ మొదలగు వాటిని తప్పనిసరిగా అంటించుట- 32వ పరిచ్ఛేదము క్రింద తగిన రిజిస్ట్రేషను కార్యాలయములో ఏదేని దస్తావేజును దాఖలుచేయు ప్రతియొక వ్యక్తి, అతని పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ సదరు దస్తావేజుకు అంటించవలెను మరియు అతని వేలిముద్రలు వేయవలెను:

అయితే, అట్టి దస్తావేజు స్థిరాస్తి స్వామిత్వమును అంతరణకు సంబంధించినదైనపుడు, ఆ దస్తావేజులో పేర్కొనిన అట్టి ఆస్తి యొక్క ప్రతి కొనుగోలుదారు మరియు అమ్మకందారుల పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫు మరియు వేలిముద్రలు కూడా దస్తావేజుకు అంటించవలెను.

అంతేకాకుండా, ప్రస్తుతము అమలులో ఉన్న ఏదేని శాసనము ననుసరించి బయోమెట్రిక్ అధిప్రమాణీకరణ ద్వారా గుర్తింపు నిరూపించబడిన ఎవరేని వ్యక్తి విషయంలో అతను దస్తావేజును దాఖలు చేయునట్టి లేదా దస్తావేజును వ్రాయునట్టి వ్యక్తి అయిననూ లేక ఏదేని అట్టి దస్తావేజులో సాక్షిగా సంతకం చేయునట్టి వ్యక్తి అయిననూ, అట్టి ఫోటోగ్రాఫులు లేక వేలిముద్రలు వేయవలసిన అవసరం ఉండదు.".

52వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టములోని 52వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (ఎ)లో "32-ఏ పరిచ్ఛేదము క్రింద" అను పదబంధమునకు బదులుగా "32-ఏఏ పరిచ్ఛేదము క్రింద" అను పదబంధమును ఉంచవలెను.

69వ పరిచ్ఛేదమునకు సవరణ.

7. ప్రధాన చట్టములోని 69వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో ఖండము (జిజి) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(జిజిజి) ఎలక్ట్రానిక్ ప్రరూపం ద్వారా దస్తావేజును దాఖలు చేయునపుడు, దస్తావేజులను దాఖలు చేయుటకు కార్యవిధానము, అనుమతి కొరకు హాజరు, ఎండార్సుమెంట్లు, సంతకము మరియు సీలు చేయు రీతి, రిజిస్ట్రేషను ఫీజులు మరియు ఇతర ఫీజుల చెల్లింపు విధానము మరియు అట్టి ఇతర ప్రక్రియలను క్రమబద్ధం చేయుట.".

8. (1) ప్రధాన చట్టములోని 77వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది పరిచ్ఛేదములను చొప్పించవలెను, అవేవనగా:

77-ఏ మరియు 77-బీ అను కొత్త పరిచ్ఛేదములను చొప్పించుట.

"77-ఏ. కొన్ని సందర్భాలలో రిజిస్టరు చేయబడిన దస్తావేజుల రద్దు:- (1) రిజిస్ట్రారు తనంత తానుగాగాని లేక ఎవరేని వ్యక్తి నుండి అందిన ఫిర్యాదుపైగాని, 22-ఏ పరిచ్ఛేదము లేక 22-బీ పరిచ్ఛేదము లేక 22-సీ పరిచ్ఛేదమునకు విరుద్ధముగా దస్తావేజు రిజిస్టరు చేయబడినట్లుగా భావించినపుడు, అట్టి దస్తావేజును ఎందుకు రద్దు చేయరాదో కారణము చూపమని దస్తావేజు కర్తకు, దస్తావేజుకు సంబంధించిన పక్షకారులందరికి మరియు తదనంతర దస్తావేజులు, ఏవేని ఉన్నట్లైతే, వాటికి సంబంధించిన పక్షకారులకు మరియు దస్తావేజు రద్దు వలన నష్టానికి గురికాగలరని రిజిస్ట్రారు భావించునట్టి ఇతర వ్యక్తులందరికీ ఒక నోటీసును జారీ చేయవలెను. దానికి సమాధానము ఏదేని అందినచో దానిని పరిశీలించిన మీదట దస్తావేజుల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయుటకు మరియు అట్టి రద్దును సంబంధిత పుస్తకములు మరియు సూచికలలో నమోదు చేయుటకు నిర్దిష్ట గడువులోగా నియమములలో నిర్వచించిన విధంగా ముఖ్య విషయములను రిజిస్ట్రారు, జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలోని కమిటీ ముందుంచును.

(2) రిజిస్ట్రేషను శాఖ ఇన్‌స్పెక్టరు జనరలు, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధికారమును కూడా వినియోగించుకొనవచ్చును.

77-బీ. అపీలు. (1) 77-ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద రిజిస్ట్రారు ఉత్తరువు ద్వారా వ్యథితుడైన ఎవరేని వ్యక్తి దస్తావేజు రద్దు తేదీ నుండి ముప్పది దినములలోగా రిజిస్ట్రేషను శాఖ ఇన్‌స్పెక్టరు జనరలుకు అపీలు చేసుకొనవచ్చును. మరియు రిజిస్ట్రేషను శాఖ ఇన్‌స్పెక్టరు జనరలు, రిజిస్ట్రారు ఉత్తరువును ఖాయపరుస్తూ, మార్పుచేస్తూ లేదా రద్దుచేస్తూ ఒక ఉత్తరువును జారీ చేయవలెను.

(2) 77-ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద రిజిస్ట్రేషను శాఖ ఇన్‌స్పెక్టరు జనరలు జారీచేసిన ఉత్తరువు విషయంలో, ఉత్తరువు తేదీ నుండి ముప్పది దినములలోగా నియమములలో నిర్వచించిన విధంగా, రాష్ట్ర ప్రభుత్వము, కమిటీకి అపీలు చేసుకొనవలెను.".

9. ప్రధాన చట్టములోని 81వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది పరిచ్ఛేదములను చొప్పించవలెను, అవేవనగా,-

81-ఏ మరియు 81-బీ అను కొత్త పరిచ్ఛేదములను చొప్పించుట.

"81-ఏ. 22-ఏ, 22-బీ మరియు 22-సీ పరిచ్ఛేదములకు విరుద్ధముగా దస్తావేజులను రిజిస్టరు చేసినందుకు పెనాల్టీ.

(1) 22-ఏ పరిచ్ఛేదము, 22-బీ పరిచ్ఛేదము లేక 22-సీ పరిచ్ఛేదమునకు విరుద్ధముగా దస్తావేజులను రిజిస్టరు చేయు, ఈ చట్టము క్రింద నియమించబడిన రిజిస్టరు చేయు ప్రతియొక అధికారి మరియు ఈ చట్టము క్రింద రిజిస్ట్రేషను కొరకు దాఖలు చేయబడిన దస్తావేజులను రిజిస్టరు చేయు బాధ్యత అప్పగించబడిన ఈ చట్టపు ప్రయోజనముల కొరకు

అతని కార్యాలయములో నియమించబడిన ప్రతియొక వ్యక్తి మూడు సంవత్సరములకు విస్తరించదగు కారావాసముతో లేదా జరిమానాతో లేదా రెండింటితోను శిక్షింపబడదగి ఉండవలెను.

(2) ఈ పరిచ్ఛేదములో ఉన్నదేది సదుద్దేశముతో చేసిన దస్తావేజు రిజిస్ట్రేషను విషయంలో వర్తించదు.

1860లోని కేంద్ర చట్టము XLV.

విశదీకరణ: ఈ ఉప-పరిచ్ఛేదము నిమిత్తం పదబంధము "సద్భావము" అనగా, తగిన జాగ్రత్త, మెలకువ మరియు బాధ్యతా వివేకంతో లేదా భారత శిక్షాస్మృతి, 1860లోని 79వ పరిచ్ఛేదము క్రింద శాసనము రీత్యా న్యాయోచితమని తనకుతానుగా విశ్వసించుచూ వాస్తవ విషయము పొరపాటుగా సద్భావముతో ఒక వ్యక్తి చేయబడినట్లుగా విశ్వసించిన లేదా చేయబడిన ఏదేని చర్య అని అర్థము.

81-బీ. కంపెనీలచే అపరాధములు. (1) ఈ చట్టము క్రింద అపరాధమును ఏదేని ఒక కంపెనీ చేసినపుడు, ఆ అపరాధము జరిగిన సమయములో ఆ కంపెనీ యొక్క బాధ్యత లేక ఆ కంపెనీ కార్యవ్యవహారములకు బాధ్యత వహించియుండిన ప్రతి వ్యక్తియు అలాగే ఆ కంపెనీయు, అట్టి అపరాధమునకు దోషిగా భావించబడవలెను మరియు తదనుసారముగా చర్యలు జరుపబడి శిక్షింపబడనగును.

అయితే, అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండా అపరాధము జరిగినదని లేదా అట్టి అపరాధము జరుగుటను నివారించుటకు తాను తగిన శ్రద్ధనంతయు తీసుకొనినట్లు అతను నిరూపించినచో, ఈ ఉప-పరిచ్ఛేదములో ఉన్నదేదీ అతనిని ఏ శిక్షకు గురిచేయదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికీ, ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమును ఒక కంపెనీ చేసియుండి, అట్టి అపరాధము ఆ కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి సమ్మతితో లేక మౌనానుకూలతతో జరిగినదనీ లేక ఆపాదించదగు ఏదేని వారి నిర్లక్ష్యముతో జరిగినదని నిరూపించబడినపుడు అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడా అట్టి అపరాధమునకు దోషిగా భావించబడవలెను మరియు తదనుసారముగా చర్యలు జరుపబడి శిక్షింపబడనగును.

విశదీకరణ: ఈ పరిచ్ఛేదము నిమిత్తము,-

(ఎ) "కంపెనీ" అనగా నిగమనికాయము అని అర్థము మరియు ఈ పదపరిధిలో ఒక ఫర్మ్ లేక వైయక్తిక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బి) "డైరెక్టరు" అనగా ఫర్మ్‌కు సంబంధించి ఆ ఫర్మ్‌లోని భాగస్వామి అని అర్థము.".

## ఉద్దేశాలు -కారణాలు

ప్రభుత్వము, దస్తావేజుల మోసపూరిత రిజిస్ట్రేషన్లను తగ్గించినప్పటికీ, నీతి విచక్షణ లేని వ్యక్తులు దొంగ సంతకం చేసిన విక్రయ దస్తావేజుల ద్వారా ఆస్తులకు అడ్డంకులను కలిగించి, అసలైన భూస్వాములకు మిక్కిలి వేదనను కలిగించుచున్నారు. స్థిరాస్తుల రిజిస్ట్రేషనులో మోసం, దొంగ సంతకాలను చేయడాన్ని మరియు మరో వ్యక్తిగా వ్యవహరించడాన్ని నివారించడానికై, రిజిస్ట్రేషనుకు ముందుగా రిజిస్టరు చేయు అధికారులచే అసలు హక్కు దస్తావేజులు, తాకట్టు భార ధ్రువపత్రాలు, రెవెన్యూ రికార్డులు మొదలగు వాటిని సరినిరూపణ చేయుటకు సంబంధించి రిజిస్ట్రేషను శాఖ ఇన్స్పెక్టరు జనరలు అనేక సర్క్యులర్‌లను జారీచేశారు. ముందు జాగ్రత్త చర్యలను తీసుకొనినప్పటికీ, దొంగ సంతకం చేసిన దస్తావేజుల రిజిస్ట్రేషను కొనసాగుతున్నది. వాటిని రద్దు చేయమని వ్యధిత వ్యక్తులు సంప్రదించుచున్నారు. రిజిస్ట్రేషను చట్టము, 1908 (1908లోని కేంద్ర చట్టము, XVI)లోని నిబంధనలు, మోసం, మరో వ్యక్తిగా వ్యవహరించడం వంటి కారణాలపై సైతం, ఒకసారి రిజిస్టరు చేయబడిన దస్తావేజును రద్దు చేయుటకు రిజిస్టరు చేయు అధికారి లేదా ఎవరేని ఇతర ప్రాధికారికి అధికారమిచ్చుట లేదు. అందుచేత ప్రజలకు తీవ్రమైన కష్టాలు కలుగుతున్నాయి.

రిజిస్ట్రేషను చేసుకొను ప్రజల కష్టాలను తగ్గించడానికి గాను ప్రభుత్వం, పై సదరు ప్రయోజనం కోసం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వర్తింపజేయుటలో 1908లోని కేంద్ర చట్టము XVIను తగిన విధంగా సవరించాలని నిర్ణయించింది.

ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలుచేయుటకు ఉద్దేశిస్తున్నది.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1, 3, 4 మరియు 5లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

రిజిస్ట్రేషను (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి యొక్క ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట, గవర్నరు, భారత సంవిధానము యొక్క 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి నిమిత్తము ప్రత్యేకించవలెను.

ధర్మాన ప్రసాదరావు
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.